PHYTO CHEM (INDIA) LIMITED

CIN : L24110TG1989PLC009500

Corporate Office : 8-3-229/23, First Floor, Thaherville, Yousufguda Checkpost, Hyderabad-500 045, Telangana.
Tel : 040 - 23557712, 23557713, Fax : 91-40-23557714.
Email : info@phytochemindia.com

PCIL/BSE/0049/2026-27

Date: 14-08-2026

To
The Deputy General Manager,
Corporate Relationship Department,
Stock Exchange Mumbai,
1st Floor, New Trading Ring,
Rotunda Building
P.J. Towers, Dalal Street, Fort,
Mumbai- 400001.

Dear Sir,

Sub: Newspaper Publication pertaining to Unaudited Financial Results for the first quarter ended June 30, 2026 - Reg.
Ref: 1. Company's Scrip Code: BSE: 524808.

***

Pursuant to Regulation 47 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, please find enclosed copies of the newspaper advertisement pertaining Unaudited Financial Results of the Company for the First Quarter ended June 30, 2026.

The advertisements were published in Business Standard (English) and Andhra Prabha (Telugu) on August 14, 2026.

This is for your information and records.

Thanking you,

For Phyto Chem (India) Limited

(Y.Janaki Ramaiah)
Executive Director
DIN: 06949910

PHYTO CHEM (INDIA) LTD * HYD *

Encl: As above

పల్లెలకు 'హ్యామ్' బాట

• రూ.16,007 కోట్లతో
17,300 కి.మీ. రహదారుల అభివృద్ధి
• 16న ములుగులో
పైలాన్ ఆవిష్కరించనున్న సీఎం

హైదరాబాద్,ఆంధ్రప్రభ: గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మార్చే దిశగా తెలంగాణ ప్రభుత్వం భారీ రహదారి అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. మారుమూల పల్లెలు, ఆదివాసీ గిరిజన ప్రాంతాలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించి.. గ్రామాలను మండల, జిల్లా కేంద్రాలతో అనుసంధానించడంతో పాటు ఆర్థిక, సామాజిక అభివృద్ధికి బాటలు వేయడమే లక్ష్యంగా హైబ్రిడ్ యాన్యుటీ మోడల్(హ్యామ్)లో రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో భాగంగా ఈ నెల 16న ములుగులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా హ్యామ్ రోడ్ల పైలాన్ ఆవిష్కరణ, పనుల ప్రారంభ కార్యక్రమం జరగనుంది. కార్యక్రమ ఏర్పాట్లను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 17,300 కిలోమీటర్ల పంచాయతీరాజ్ రహదారులను మూడు దశల్లో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. తొలి దశలో 7,450 కిలోమీటర్ల మేర 2,162 రహదారులను అభివృద్ధి చేయనున్నారు. వీటి ద్వారా రాష్ట్రంలోని 96 నియోజకవర్గాలకు ప్రయోజనం చేకూరనుంది. మొదటి విడతలో సుమారు 90 శాతం మేర ఇప్పటికే ఉన్న రహదారులను ఆధునీకరించడానికి ప్రాధాన్యమిస్తున్నారు. ఈ భారీ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం రూ.16,007.56 కోట్లను మంజూరు చేసింది. గ్రామ పంచాయతీల నుంచి మండల కేంద్రాలకు, అక్కడి నుంచి జిల్లా కేంద్రాలకు, జిల్లా కేంద్రాల నుంచి రాష్ట్ర రాజధానికి మెరుగైన రహదారి అనుసంధానం కల్పించేలా రోడ్లను ఎంపిక చేశారు. క్షేత్ర స్థాయి అధికారులతో సంప్రదింపులు జరిపి ప్రజా అవసరాలు, రహదారుల ప్రాధాన్యత, రవాణా సౌకర్యం, కనెక్టివిటీ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని మార్గాలను గుర్తించారు. రహదారి సౌకర్యం తక్కువగా ఉన్న గ్రామీణ, గిరిజన, మారుమూల ప్రాంతాలకు ప్రాధాన్యం ఇచ్చారు.

15 ఏళ్ల నిర్వహణ బాధ్యత కూడా వారిదే

హ్యామ్ విధానంలో రహదారి నిర్మాణంతో పాటు దీర్ఘకాలిక నిర్వహణకూ ప్రాధాన్యం ఉంటుంది. నిర్మాణ పనులను 30 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రోడ్లు నిర్మించిన అనంతరం వాటి నిర్వహణ బాధ్యతను కూడా సంబంధిత కన్సల్టెంట్ సంస్థలే 15 ఏళ్లపాటు చేపట్టనున్నాయి. రహదారుల నాణ్యత, నిర్వహణపై దీర్ఘకాలిక పర్యవేక్షణ ఉండనుంది. హ్యామ్ విధానంలో మొత్తం నిర్మాణ వ్యయంలో 40 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుండగా, మిగిలిన 60 శాతాన్ని నిర్మాణ సంస్థలు సమకూరుస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను 15 ఏళ్ల కాలంలో 30 విడతల్లో చెల్లించనుంది. మొత్తం హ్యామ్ రహదారి అభివృద్ధి కార్యక్రమాన్ని 17 ప్యాకేజీలుగా విభజించారు. ఇప్పటికే 14 ప్యాకేజీలకు లెటర్ ఆఫ్ అవార్డ్స్ జారీ చేశారు. మిగిలిన మూడు ప్యాకేజీలకు టెండర్ ప్రక్రియ కొనసాగుతోంది. పనులు పూర్తయితే రాష్ట్రంలోని అనేక మారుమూల గ్రామాలకు అన్ని కాలాల్లో రవాణా సౌకర్యం అందుబాటులోకి రానుంది.

రైతులు, విద్యార్థులు, రోగులకు ఊరట

మెరుగైన రహదారులు గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరచనున్నాయి. రైతులు పంటలను మార్కెట్లకు వేగంగా తరలించేందుకు, గర్భిణులు, రోగులు అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు సకాలంలో చేరేందుకు రహదారులు ఉపయోగపడతాయి. విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు సులభంగా వెళ్లే అవకాశం కలుగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో కొత్త ఉపాధి, వ్యాపార అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. గిరిజన, మారుమూల ప్రాంతాలకు మెరుగైన కనెక్టివిటీ అందించడం ద్వారా ఆయా ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుంది.

కేసీఆర్ బంధువు జోగినపల్లి శ్రీనివాస్ మృతి

యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూత

హైదరాబాద్,ఆంధ్రప్రభ: బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బావమరిది జోగినపల్లి శ్రీనివాస్ రావు గురువారం ఉదయం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో కేసీఆర్ కుటుంబ సభ్యులు, బంధువులు, బీఆర్ఎస్ నాయకుల్లో విషాదం నెలకొన్నది. తన మేనమామ శ్రీనివాస్ రావు మృతి చెందడంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు. సుచిత్రలోని శ్రీనివాస్ రావు నివాసానికి చేరుకున్న కేటీఆర్, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మరోవైపు మాజీ మంత్రులు హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే మల్లారెడ్డి యశోద ఆస్పత్రికి చేరుకుని శ్రీనివాస్‌రావు పార్థివదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్రీనివాస్ రావుమృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పక్షనేత వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి, పార్టీ నాయకులు, శాసన సభ్యులు సంతాపం ప్రకటించారు.

నేడు ట్రైనీ ఐపీఎస్ బెయిల్ పిటిషన్ విచారణ

హైదరాబాద్,ఆంధ్రప్రభ: ట్రైనీ ఐపీఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణను రాజేంద్రనగర్ కోర్టు శుక్రవారానికి వాయిదా వేసింది. పోలీసుల తరపున కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది. గురువారం బెయిల్ పిటిషన్‌పై ఇరుపక్షాల వాదనలు కొనసాగగా, పోలీసుల దర్యాప్తు తీరుపై ఉదయ్ కృష్ణారెడ్డి తరపు న్యాయవాదులు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇప్పటికే పోలీసులు పలుమార్లు కోర్టు ఆదేశాలను ఉల్లంఘించారని న్యాయవాదులు మెజిస్ట్రేట్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. పోలీసులు శుక్రవారం నాటికి కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశించడంతో విచారణ జరగనుంది.

అప్పు తీర్చలేదని పసికందు కిడ్నాప్?

పోలీసుల జోక్యంతో తిరిగి అప్పగింత

హైదరాబాద్,ఆంధ్రప్రభ: తీసుకున్న అప్పును తిరిగి చెల్లించలేదన్న కారణంతో 21 రోజుల పసికం దును అపహరించేందుకు ఓ వ్యక్తి ప్రయత్నించడం కల కలం రేపింది. అప్పు చెల్లిస్తేనే చిన్నారిని తిరిగి ఇస్తామని బెదిరించినట్లు బాధిత కుటుంబం ఆరోపించింది. చివ రకు విషయం పోలీసుల దృష్టికి వెళ్లడంతో పసికందు ను తిరిగి తల్లిదండ్రులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజేంద్రనగర్‌లోని మాని క్యేశ్వర్‌నగర్‌కు చెందిన అనిత, రాఘవేందర్ దంపతులు గతంలో స్థానికంగా ఉండే మిట్టు, మంజుల దంపతుల వద్ద రూ.30 వేల అప్పు తీసుకున్నారు. ఆర్థిక ఇబ్బందు ల కారణంగా నిర్ణీత సమయంలో అప్పు తీర్చలేకపో యారు. దీంతో మిట్టు తరచూ వారి ఇంటికి వెళ్లి డబ్బు లు చెల్లించాలని ఒత్తిడి చేసేవాడని బాధితులు తెలిపారు. ఈ క్రమంలో అనిత, రాఘవేందర్ తమ బంధువుల ఇంట్లో ఉండేందుకు హనుమాన్‌నగర్ వెళ్లారు. వారికి ఇటీవలే ఆడబిడ్డ జన్మించగా, ప్రస్తుతం ఆ చిన్నారికి కేవలం 21 రోజుల వయసు. బంధువుల ఇంటి ఆచూకీ తెలుసుకున్న మిట్టు.. తన భార్య మంజులతో పాటు మరో మహిళను తీసుకుని అక్కడికి వెళ్లాడు. అప్పు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశాడు. కొంత సమ యం ఇవ్వాలని బాధితులు కోరినా వారు అంగీకరించ లేదని సమాచారం. అప్పు చెల్లించకపోతే పసికందును తీసుకెళ్తామని బెదిరించినట్లు బాధితులు ఆరోపించా రు. వాగ్వాదం అనంతరం టిఫిన్ చేయిస్తామని చెప్పి మిట్టు, మంజుల పసికందును తీసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు. దీంతో అనుమానం వచ్చిన చిన్నారి తల్లి వెంటనే పోలీసులకు సమాచారం అందించింది. విషయం పోలీసుల దృష్టికి వెళ్లడంతో కొద్దిసేపటికే వారు పసికందును తిరిగి తీసుకొచ్చి తల్లికి అప్పగిం చినట్లు తెలుస్తోంది. తన బిడ్డను తీసుకెళ్లేందుకు ప్రయ త్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితు రాలు పోలీసులను కోరింది. ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు.